


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం
తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:24    ఎడిటర్: రాపోలు లింగస్వామి    24 -09 -2026 గురువారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam,    పేజీలు:4    వెల: 2-00

## రెండు డీఏలకు సర్కార్ ఓకే

హైదరాబాద్:తెలంగాణ ప్రభు    సంఘాల నేతలు హర్షం వ్యక్తం    68 డిమాండ్‌లను ప్రభుత్వం



త్వంతో ఉద్యోగ సంఘాలు జరి పిన చర్చలు ముగిశాయి. రెండు డీఏలు ఇచ్చేందుకు సర్కార్ అంగీ కరించింది. అలాగే నాలుగు నెల ల తర్వాత మరో డీఏ ఇచ్చేందుకు ఓకే చెప్పింది. అంతేకాకుండా, ఈ నెలలోనే పీఆర్సీపై నిర్ణయం తీసు కుంటామని హామీ ఇచ్చింది. పీఆర్సీ కమిషన్ గడువును పొడి గించకుండా నివేదిక అందేలా చూడాలని ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. గడు వులోపే పీఆర్సీ ప్రకటించా లని కోరాయి. డీఏ, పీఆర్సీ విషయం లో ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ చేశారు. ఈ సమావేశంలో సీఎ స్ సంజయ్ జాజు, ఉన్నతా ధికా రులు, ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు పాల్గొన్నారు.

**ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది**

సమావేశం అనంతరం సచివా లయం మీడియా పాయింట్ వద్ద తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లా డుతూ... సీఎస్ ఆధ్వర్యంలో జాయింట్ స్టాఫ్ కమిటీ మీ టింగ్ జరిగిందని తెలిపారు. ఉద్యోగుల నుంచి వస్తున్న ప్ర ధాన డిమాండ్లతో ఈనెల 6న ఉద్యోగ సంకల్ప సభ నిర్వహిం చామని తెలిపారు. మొత్తం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలం గా స్పందించిందని. అన్ని సమస్య ల పరిష్కారానికి మార్గం చూపించినట్లు తెలిపారు. తమ డిమాండ్ల విషయంలో చొరవ తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ సంజయ్ జాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి డీఏ 3.64, రెండో డీఏ 2.74 కు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. కమిటీ నివేదిక రాగానే పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారని లచ్చిరెడ్డి పేర్కొన్నారు.

## ఎంబీబీఎస్ మేనేజ్‌మెంట్ కోటా భర్తీకి నోటిఫికేషన్




హైదరాబాద్: తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటా కింద ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి కాళోజీ హెల్త్ యూనివర్సిటీ రెండో విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, అనురాగ్ యూనివర్సిటీ అనుబంధ నీలిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సె?సలోని సీట్లు కూడా ఇందులో ఉన్నాయి. తుది మెరిట్ జాబితాలో చోటు దక్కించుకున్న అర్హులైన అభ్యర్థులు కళాశాలల ప్రాధాన్యం ప్రకారం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని వర్సిటీ వెల్లడించింది.

## ఐదు జిల్లాలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ : వినాయక నిమజ్జనం సందర్భంగా ఈనెల 25న



తెలంగాణ ప్రభుత్వం సెలవు దినాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రకటించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం వినాయన నిమజ్జనం పురస్కరించుకుని హైదరాబాద్?సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్,మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించింది. ?ఈ సెలవుకు బదులుగా నవంబర్ 14న పనిదినంగా పరిగణించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు.. కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి..



హైదరాబాద్: అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండురోజుల పాటు భారీ నుం చి అత్యంత భారీ వర్షాలు కురి సే అవకాశం ఉందని వాతావ రణశాఖహెచ్చరించిననేప థ్యం లో రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లా ల కలెక్టర్లు మరింత అప్ర మ త్తంగాఉండాలనిరాష్ట్ర రెవె న్యూ ,విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి ఆదే శించారు. పెద్దపల్లి, జ యశం కర్ భూపాలపల్లి,ములు గు, భద్రాద్రికొత్తగూడెం,ఖమ్మం, మ హబూబాబాద్, వరం గల్,హ న్మకొండజిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ముంద స్తు సహాయ కచర్యలు చేపట్టాలని సూచిం చారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరు వులు,వరద ప్రభావిత ప్రాం తాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాల ని, అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలిం చేలా అధికారు లు సిద్ధంగా ఉ ండాలని ఆదేశిం చారు. ప్రతి జిల్లాలో 24గంటలూ అందుబా టులో ఉండే కం ట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ సహాయం అందించాలని కలెక్టర్లను ఆదే శించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలాజిల్లా యం త్రాంగం సమన్వ యంతో పని చేయాలని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాగు లు, చెరువులు, వరద ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

## జూరాలకు కుడి, ఎడమ కాలువకు నీటి విడుదల

గద్వాల సాగునీటి కోసం రైతులు చేస్తున్న పోరాటం ఫలించింది. కాంగ్రెస్ సర్కార్ దిగి వచ్చి రైతుల కు జూరాల రిజర్వాయర్ పంట కాలువలకు బుధవారం నీటిని విడుదల చేసింది. పంట కాలు వలకు నీటిని విడుదల చేయా లని గతవారం రోజులుగా జూ రాల ఆయకట్టు రైతులు ఆందో ళన చేస్తున్న విషయం తెలిసిం దే. గత రెండు రోజుల నుంచి రైతుల చేస్తున్న పోరాటం తీవ్రం కావడంతో ప్రతిపక్షాలు బిఆర్ ఎస్, బిజెపి నాయకులు కూడా సంఘీభావం తెలిపారు. దీంతో చేసేది లేక రైతులకు నీటిని విడు దల చేశారు. ముఖ్యంగా బిజెపి నాయకులు పెద్ద ఎత్తున రైతులకు సంఘీభావం తెలిపి నీ టిని విడు దల చేసేలా కృషి చేశా రు. తాగు నీటి అవసరాల మేరకే జూరాలలో నీళ్లు ఉన్నాయని అధికారులు చెప్పడంతో అన్నదాతలు కన్నెర్ర చేశారు. రైతులు చేపట్టిన ఆందో ళనకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మద్దతు



తెలిపాయి. దీంతో రైతుల ఆందోళనలు మరింత ఉ ద్ధృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చారు. ఈ క్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేఘ రెడ్డి మధుసూదన్ రెడ్డిలు విషయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కర్ణాటకకు వెళ్లారు. కర్ణాటక ప్రభుత్వం కూడా నీటి నిడు దల చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో నీటి విడుదలకు మార్గం సుగమ మైంది. ఇదిలా ఉండగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి 2,687 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో అధికార యంత్రాంగం హుటాహుటిన కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసింది.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి

తుంగతుర్తి సెప్టెంబర్ 23..తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన తాటిపాముల గ్రామంలోజడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో రూ.7 కోట్ల నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేసిన మంత్రిప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మంత్రి ఉత్తమ్‌కావెంట్స్. తాను



రాజకీయాలు చేయడానికి గ్రామానికి రాలేదు. నేను తుంగతుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేయను. తాటిపాముల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా. తాను పుట్టి పెరిగిన ఈ గ్రామ ప్రజలు రుణాన్ని తీర్చేందుకు తాను ఎల్లవేళలా ప్రజలందరికీ అందుబాటులో ఉంటా. దేవాదుల నీళ్లను ఈ నియోజకవర్గానికి తెచ్చేందుకు రెండేళ్లలో పూర్తి చేస్తాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, కాళేశ్వరం ప్రాజెక్టులను కట్టింది వాళ్లే... కూల్చింది వాళ్లే. తుమ్మిడిహట్టి ప్రాజెక్టును మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తాం. హైదరాబాద్, సూర్యాపేట కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ఈ గ్రామంలో పాఠశాలల నిర్మాణం చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఈ గ్రామంలో చిన్ననాటి జ్ఞాపకాలను ప్రజలతో నెమరు వేసుకున్న మంత్రి ఉత్తమ్. అనంతరం యశ్వంతపూర్ వాగు పనులను పరిశీలించిన మంత్రి.






# సంపాదకీయం

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందిలా!

2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా ప్రశంసలు అందుకున్న తెలంగాణ, నేడు ఆదాయ వృద్ధిలో ఆందోళనకరమైన మందగమనాన్ని చవిచూస్తున్నది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొమ్మిదిన్నరేండ్ల కొనసాగిన బలమైన ఆర్థిక విస్తరణ తర్వాత, 2023-24 అనంతర కాలంలో రాష్ట్ర ఆదాయ వృద్ధి తిరోగమిస్తున్నది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి.అందులో అస్థిరమైన బడ్జెట్ నిర్వహణ ప్రధానమైనది. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాల్సిన భారీ ప్రాజెక్టులు పూర్తి కాలేదు,వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోలేదు. ఆర్థిక వృద్ధిలో మందగమనం కేవలం అంకెల్లో కనిపించే తగ్గుదల మాత్రమే కాదు, పెట్టుబడికి- దాని ఫలితానికి మధ్య, ఖర్చుకు-ఉత్పాదకతకు మధ్య ఏర్పడిన లోతైన అగాధాన్ని ప్రతిబింబిస్తున్నది.

**పూర్తి కాని ప్రాజెక్టుల భారం**

తెలంగాణ సాగునీటి రంగంలో భారీ ఖర్చు చేయడం,అదే సమయంలో ప్రాజెక్టులు పూర్తిలో నిర్లక్ష్యం చేసిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. 2023 మార్చి నాటికే అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో చివరి దశకు చేరుకున్నాయి. మొత్తం 20 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు ఇంకా పూర్తి కావాల్సి ఉండింది. వీటి మొత్తం అంచనా వ్యయం రూ. 1.02 లక్షల కోట్ల నుంచి రూ. 2.06 లక్షల కోట్లకు పెరిగింది. వీటిపై ఇప్పటికే రూ. 1.73 లక్షల కోట్లు ఖర్చు అయింది. వీటిలో దాదాపు అన్నీ తుదిదశలోనే ఉన్నాయి. ఈ నిర్లక్ష్య ప్రభావం తీవ్రంగా కనిపిస్తున్నది. పెరిగిన వ్యయాలు రుణసేవల ప్రాధాన్యతను పెంచాయి. ప్రయోజనాలు ఆలస్యం కావడంతో సాగునీటి విస్తీర్ణం, వ్యవసాయ ఉత్పత్తి పెరుగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. మొత్తంగా సాగునీటి రంగం భారీ పెట్టుబడులను వినియోగించుకున్నది.

కానీ పెట్టుబడిపై రాబడులు రావాల్సిన చివరి దశలో ప్రాజెక్టులు నిలిచిపోయాయి. పూర్తికాని మూలధన నిర్మాణం ద్వారా ఆర్థిక వనరులు వృథా కావడానికి ఇదొక స్పష్టమైన ఉదాహరణగా చెప్పవచ్చు. ఒకవేళ 2023 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి ఉంటే, దాదాపు రూ. 30,000-40,000 కోట్ల అదనపు ఆర్థిక వ్యయంతో చాలా ప్రధానమైన ప్రాజెక్టులు 2027-28 నాటికి పూర్తయ్యేవి. ప్రాజెక్టులు పూర్తయి ఉంటే లక్షలాది ఎకరాలకు సాగునీటి సామర్థ్యం అందుబాటులోకి వచ్చేది. వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, జీఎస్టీ ఆదాయ పెరుగుదల మునుపటి క్రమంలో ఉండేది. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం లభించేది. 2023 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇచ్చి ఉంటే, 2027-28 నాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితిలో కీలక మలుపు కనిపించేది. ఆర్థిక వృద్ధికి సాగునీరు ప్రధాన కారణంగా నిలిచేది. కానీ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడంలో ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం ఆర్థికంగా నష్టాలను కలిగించింది.

**పారిశ్రామిక మౌలిక వసతులు నిరుపయోగం**

రెండున్నరేండ్లుగా పారిశ్రామికరంగ పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉన్నది. హైదరాబాద్ ఫార్మాసిటీ, జహీరాబాద్ నిమ్జ్‌తోపాటు టీఎస్ఐఐసీ పరిధిలోని అనేక పారిశ్రామిక పార్కుల నిర్మాణంలోనూ జాప్యాన్ని ఎదుర్కొంటున్నాయి. భూ ముల కేటాయింపులు జరిగినప్పటికీ, చాలా కంపెనీల యూనిట్లు ఇంకా కార్యకలాపాలు ప్రారంభించలేదు. నిధుల మళ్లింపు, మార్కెట్ విలువ కంటే తక్కువ ధరలకు రాయితీతో భూముల కేటాయింపులు జరిగినట్టు వివిధ దర్యాప్తుల్లో బయటపడింది. భూమి కేటాయింపు జరిగిన 1,642 యూనిట్లలో కొద్దిపాటి యూనిట్లు మాత్రమే ఉత్పత్తిని ప్రారంభించాయి.ఇలాంటి జాప్యం కారణంగా ఎదురైన పరిణామాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. యూనిట్లలో కార్యకలాపాలు జరుగపోవడంతో ఆస్తి పన్ను లేదా రిజిస్ట్రేషన్ ఆదాయం రావడంలేదు. తయారీ రంగంలో ఉత్పత్తి లేకపోవడంతో జీఎస్టీ ద్వారా కూడా ఆదాయం లభించడంలేదు. ఉద్యోగాలు పెరిగితే వినియోగం పెరిగి పరోక్ష పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. కానీ ఉద్యోగాల కల్పనలోనూ ప్రతికూల వాతావరణం నెలకొన్నది. దీంతో పన్నుల ఆదాయం పెరుగలేదు. ఆదాయాన్ని సమకూర్చాల్సిన పారిశ్రామిక మౌలిక వసతులు, చివరకు ఆర్థిక భారంగా మారాయి.

**ఆర్థిక వ్యవస్థలో గొలుసు ప్రభావం**

పారిశ్రామిక రంగంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టులు, పడిపోతున్న ఆదాయం మధ్య సంబంధం కేవలం కాగితాలపై చెప్పే సిద్ధాంతపరమైనది కాదు. దాన్ని లెక్కల ద్వారా కూడా అంచనా వేయవచ్చు. నిలిచిపోయిన ప్రతి ప్రాజెక్టూ, రావాల్సిన ఆదాయ మార్గాలను అడ్డుకున్నది. రుణ బాధ్యతలు పెరుగుతున్న సమయంలో, దాని సమిష్టి ప్రభావం పన్నుల పునాది కుదించుకుపోవడంగా మారింది. తెలంగాణకు రాకుండాపోయిన ఆదాయం వల్ల ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడింది. సాధారణంగా మౌలిక వసతులపై పెట్టుబడులు పెడితే సత్ఫలితాలు వస్తాయి.ప్రతిరూపాయి కూడా అనేక రెట్ల ఆదాయాన్ని సమకూర్చుతుంది. కానీ 2023-24 తర్వాత తెలంగాణ ఎదుర్కొన్న అనుభవం ఇందుకు విరుద్ధంగా, ప్రతికూల ప్రభావాన్ని చూస్తున్నది. ఆర్థిక వ్యవస్థ మందగమనం అనేది వివిధ దశల్లో జరుగుతుంది. ప్రాజెక్టులు నిలిచిపోయినప్పుడు కాంట్రాక్టులకు చెల్లింపులు ఆగిపోతాయి. దీంతో స్థానిక ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యత తగ్గుతుంది. ప్రాజెక్టులకు అనుబంధ పరిశ్రమలైన సిమెంట్, ఉక్కు, రవాణా రంగాలు డిమాండ్‌ను కోల్పోతాయి.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో ఘనంగా రక్తదాన శిబిరం

**బీజేవైఎం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం..**
**రక్తదానం చేసిన పోరెడ్డి రవీందర్ రెడ్డి**



నాగోల్, జ్యోతి ప్రభంజనం, : సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం ) ఆధ్వర్యంలో నాగోల్‌లోని పీబీఆర్ కన్వెన్షన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, యువమోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి స్వయంగా రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, సంఘటన మంత్రి చంద్రశేఖర్ తివారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ రావు, వీరేందర్ గౌడ్, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాచం వెంకటేశ్వర్లు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, రాష్ట్ర నాయకుడు పి. భరత్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు భాస్కర్, యశపాల్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రం చెన్నకేశవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నందికొండ గీత తదితరులు హాజరయ్యారు. డివిజన్ అధ్యక్షులు సద్ది సందీప్ రెడ్డి, జయ ప్రకాష్, జి. శ్రీనివాస్, పి. శ్రీకాంత్, ఏ. మల్లేష్‌తో పాటు బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని, రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.

## నా కవితా బాటలు

నేను వ్రాసిన కవితలకు మీ మాటలే బాటలు
నా కలానికి కదలికనిచ్చిన మీ పలుకులే పాటలు
నా ఊహలకు ఊపిరిపోసిన మీ ఆలోచనలే తోటలు
నా భావాలకు భాష నేర్పిన మీ సూచనలే కోటలు
నాలో దాగిన భావాలకు మీ మాటలే మేలుకొలుపులు
నాలో నిదురించిన అక్షరాలకు మీ మాటలే మలుపులు
నాలో కదిలిన ఆలోచనలకు మీ మాటలే వెలుగులు
నాలో పూసిన కవితలకు మీ ప్రోత్సాహమే పూలు
ఒక్కో పదం పలికింది మీ ప్రేరణతో పాటగా
ఒక్కో పాదం నడిచింది మీ సూచనల బాటగా
ఒక్కో భావం విరిసింది మీ మాటల తోటగా
ఒక్కో కవిత మెరిసింది మీ ఆశీస్సుల వెలుగుగా
నా కలం కదిలింది మీ ప్రేమను తలచుకొని
నా మనసు మురిసింది మీ మాటలను విని
నా ఊహలు విరిశాయి మీ ప్రోత్సాహం పొంది
నా కన్నులు తడిశాయి ఆనందాన్ని నింపుకొని
అక్షరాల అల్లికలో మీ ఆప్యాయతల జాడలు
భావాల పలుకుల్లో మీ ప్రోత్సాహపు నాదాలు
కవితల కదలికలో మీ సూచనల సవ్వడులు
నా గుండె లోతుల్లో మీ జ్ఞాపకాల వెలుగులు
మీరు చెప్పిన మాటలు నాకు మధుర గీతాలు
మీరు చూపిన దారులు నాకు విజయ బాటలు
మీరు ఇచ్చిన ప్రోత్సాహం నా కలానికి రెక్కలు
మీరు నింపిన నమ్మకం నా కవితకు మెరుపులు
నేను రాసే ప్రతి పదం మీకే నా వందనాలు



నేను కట్టే ప్రతి పాదం మీకే నా కానుకలు
నేను పూయించే ప్రతి భావం మీకే నా కృతజ్ఞతలు
నా మదిలో ఆనంద భాష్పాలై నిలిచే మీ జ్ఞాపకాలు.

రచన : కె. మురళీమోహన్ రాజు, నెల్లూరు. చరవాణి : 9866179385

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**- మాజీ కౌన్సిలర్ బండారి**
**- గణపతి మండపం వద్ద అన్న ప్రసాదం**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):అన్నం పరబ్రహ్మ స్వరూపమని మాజీ కౌన్సిలర్ బండారి అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 56 డివిజన్లో గణపతి నవరాత్రులు ఉత్సవంలో భాగంగా బాలగణపతి సేన ఆధ్వర్యంలో బుధవారం అన్నప్రసాద కార్యక్రమాన్ని గోపు వెంకటరమణా రవీందర్ ల కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ బండారి పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి అన్నదానం ఒక పవిత్రమైన అర్పణగా భావిస్తారని తెలిపారు. వేల సంవత్సరాలుగా ఉన్న గొప్ప సంస్కృతి అని తెలిపారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఘనమైన సంస్కృతి సంప్రదాయాలను పరీరక్షించుకోవాల్సిన బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ రుక్మంగాధర్ బండారి, కార్పొరేటర్ గద్దం శాంతి ప్రియ, ఏమునూరి శివ, పంది రాజు, రజనీకాంత్, గద్దం ప్రభాకర్, పవన్, రాకేష్, మనోజ్, కిరణ్, భాస్కర్, నరేష్, రూప బండారి, మునిగ సుజాత, రాజ్య లక్ష్మి, సౌజన్య, సృజన, స్రవంతి, వరలక్ష్మి, సంధ్య, పావని తదితరులు పాల్గొన్నారు.



# చదువు - సంపాదన

అక్షరాలు రానివాడు లక్షలు లక్షలు సంపాదిస్తుంటే
లక్షలు ఖర్చుపెట్టి చదివినవాడు లెక్కలతోనే బతుకుతున్నాడు
ఒకడు అనుభవాన్ని పుస్తకంగా మార్చుకున్నాడు
మరొకడు పుస్తకాలను జీవితంగా మార్చుకున్నాడు
ఒకడికి చదువు లేకపోయినా దారులు వెతికే తెలివుంది



మరొకడికి చదువు ఉన్నా దారుల మధ్య గోడలున్నాయి
సర్టిఫికెట్లు గోడలపై వేలాడుతున్నాయి
అప్పుల కాగితాలు మాత్రం గుండెలపై వేలాడుతున్నాయి
డిగ్రీ చేతిలో ఉన్నాజీతం చేతిలో నిలవడం లేదు
నెల జీతం రాకముందేనెల ఖర్చులన్నీ వరుసలో నిలబడుతున్నాయి
ఒక పక్క అప్పులు పలకరిస్తుంటే
మరో పక్క ఇ.ఎం.ఐ.లు తలుపు తడుతున్నాయి
చదువుకున్నవాడు జీతం కోసం సమయాన్ని అమ్ముకుంటున్నాడు
చదువులేనివాడు సమయాన్ని వ్యాపారంగా మార్చుకుంటున్నాడు
అక్కడ పుస్తకం కన్నా మార్కెట్ పెద్ద గురువైంది
ఇక్కడ మార్కుల కన్నా అవకాశాన్ని పట్టుకోవడం పెద్ద విద్యైంది
చదువు సంపాదనకు తలుపు చూపిస్తుంది
కానీ ఆ తలుపు తెరవడానికి తెలివి తాళం కావాలి
జ్ఞానం ఉంటేనే జీవితం మారదు
ఆ జ్ఞానాన్ని ఆచరణలో పెట్టినప్పుడే మార్పు మొదలవుతుంది
పట్టాలు భవిష్యత్తుకు హామీ పత్రాలు కావు
పట్టుదలే జీవితానికి అసలైన పెట్టుబడి
చదువు మనసుకు వెలుగు ఇవ్వాలి
ఆ వెలుగు దారిని చూపించాలి
దారి అవకాశాన్ని చేరాలి
అవకాశం కష్టంతో కలవాలి
అప్పుడు అక్షరాలైనా, అనుభవమైనా సంపదగా మారుతుంది
లేకపోతే లక్షల చదువు కూడా నెలాఖరున అప్పుల లెక్కగానే మిగులుతుంది.

రచన : కె. మురళీమోహన్ రాజు, నెల్లూరు. చరవాణి : 9866179385

## గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఎల్బీనగర్, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి, సెప్టెంబర్ 23:గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మన్సురాబాద్, హయత్‌నగర్ డివిజన్ల పరిధిలోని లెక్చరర్స్ కాలనీ, వినాయక కాలనీ, సౌజన్య కాలనీ,



అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాలను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పైన ప్రజలకు అవగాహన సదస్సు

దేవరకద్ర జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 23:దేవరకద్ర మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో దేవరకద్ర ఎస్సై భాస్కర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివన్న ,పోలీస్ బృందం ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్సై కానిస్టేబుల్స్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల పైన ప్రతిరోజు రోజు దొంగతనాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు



అప్రమత్తంగా తెలుసుకోవాలని తెలియజేశారు.

# సీతారామ ప్రాజెక్టుతో సాగునీటి విస్తరణకు చర్యలు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**
**- సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత**
**- రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి**
**- మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం**
**- తుమ్మల చెరువుకు గోదావరి జలాలు విడుదల చేసిన మంత్రులు**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):సీతారామ ప్రాజెక్టుతో పది నియోజకవర్గాల్లో సాగునీటి విస్తరణకు చర్యలు తీసుకుంటున్నట్లుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ అశ్వాపురం మండలం మారేళ్లపాడులో ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. మరెళ్లపాడు పథకం పంపులను ఆన్ చేసి గోదావరి జలాలను తుమ్మల చెరువుకు విడుదల చేసిన మంత్రులు అనంతరం పథకాన్ని జాతికి అంకితం చేశారు. సుమారు రూ.610 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకం ద్వారా తొలి విడతలో 4,300 ఎకరాలకు, దశలవారీగా అశ్వాపురం మండలంలో 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. అనంతరం గొందిగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తుమ్మల చెరువుకు గోదావరి జలాలు అందించాలన్న అశ్వాపురం ప్రాంత రైతుల చిరకాల కోరిక నెరవేరిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి అశ్వాపురం పినపాక ప్రాంతం నుంచి గోదావరి జలాలను పాలేరు వరకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను ఆర్థిక ఇబ్బందులు అనుమతులు సవరించిన అంచనాలు తదితర సమస్యలను అధిగమిస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన అదనపు నిధులను ముఖ్యమంత్రి మంజూరు చేశారని మంత్రి తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు జూలూరుపాడు టన్నెల్, లలితాపురం వద్ద ఎత్తిపోతల పథకం తదితర అంశాలపై సర్వేలు నిర్వహించి సవరించిన అంచనాలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అన్నదైవం ప్రాజెక్టుకు కూడా గోదావరి జలాలను విడుదల చేస్తున్నామని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు సహకరించాలని భూములు కోల్పోయే వారికి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా సుమారు పది నియోజకవర్గాల్లో సాగునీటి విస్తరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంలో ప్రగళ్లపల్లి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి పాలెంవాగు తాలిపేరు మోడికుంటవాగు వంటి ప్రాజెక్టులతో అనుసంధానం చేస్తే మరిన్ని మండలాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని చెప్పారు. పులుసుబొంత్ ప్రాంతంలో అటవీ అనుమతులు ప్రత్యామ్నాయ భూముల గుర్తింపు వంటి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సాధ్యమైన ప్రాంతాల్లో చిన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను ఏర్పాటు చేసి గోదావరి జలాలను నిల్వ చేయాలని సూచించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీరు విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల రైతులకు సూచించారు. రబీ సీజన్‌లో తక్కువ నీటి అవసరం ఉన్న తక్కువ కాలంలో పూర్తయ్యే పంటలను సాగు చేయాలని కోరారు. అశ్వారావుపేట, పినపాక ప్రాంతాల్లో ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని అవసరమైన మేరకు మొక్కలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల ఆర్థికాభివృద్ధి సాగునీటి వనరుల విస్తరణ వ్యవసాయ రంగ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీ మేరకు రూ.350 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. పుష్కరాల నాటికి సాధ్యమైనంత మేరకు పనులు పూర్తి చేసి భద్రాచలాన్ని దక్షిణ అయోధ్యగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళు రహదారులు సాగునీరు విద్య వైద్య రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.సంక్షేమానికే ప్రాధాన్యత...మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదలు రైతులు గిరిజనులు మహిళలు నిరుద్యోగులు యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసా సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత 30 నెలల్లో సుమారు 72 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తొలి విడతలో 4,300 ఎకరాలకు, దశలవారీగా అశ్వాపురం మండలంలో 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పనులు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. పులుసుబొంత్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి త్వరలో టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూర్గంపాడు ప్రాంతంలోని దొమ్మలవాగు రిజర్వాయర్, ఇతర చిన్న నీటిపారుదల పథకాలపై ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల తదుపరి దశల్లో అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. సన్న బియ్యం పంపిణీ రేషన్ కార్డులు విద్య వైద్య రంగాల్లో ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తరించడంతో రోజుకు సుమారు 450 నుంచి 500 మంది వరకు సేవలు పొందుతున్నారని తెలిపారు.రైతుల్లో ఆనందం చూడడమే లక్ష్యం..మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ రైతుల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా అశ్వాపురం మండలంలోని సుమారు 24 గ్రామాలతో పాటు ఇతర మండలాలకు కూడా సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని విద్యార్థుల హాస్టళ్లలో కాస్మోటిక్ మెస్ ఛార్జీలు సన్న బియ్యం వంటి సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ రుణమాఫీ సామాజిక భద్రత పింఛన్లు వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభంతో అశ్వాపురం, పినపాక ప్రాంత రైతుల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. గోదావరి జలాలు తుమ్మల చెరువుకు చేరుకోవడం రైతులకు పండుగ వాతావరణాన్ని కల్పించిందన్నారు.



2005 డిసెంబర్ 31న దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుకు పునాది వేసినప్పటి నుంచి జరిగిన పరిణామాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రాజెక్టు రూపకల్పనలో మార్పులు చేసి సీతారామ ప్రాజెక్టుగా అభివృద్ధి చేశారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2025 ఆగస్టు 15న సీతారామ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు.అశ్వాపురం మండలంలో కుడి కాలువ పనులకు సుమారు రూ.130 కోట్లతో పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. చింతకుంట, జగ్గారం పరిధిలోని ఎర్రబోకల చెరువు, మిట్టగూడెం పరిధిలోని లోయర్ చెరువుతో పాటు అనుసంధాన చెరువులకు నీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కుడి కాలువ ద్వారా తొమ్మిది గ్రామపంచాయతీలకు నీరు అందించి సుమారు 11,981 ఎకరాల కమాండ్ ఏరియాను స్థిరీకరించే అవకాశం ఉందన్నారు. కుడి, ఎడమ కాలువల ద్వారా 24 గ్రామపంచాయతీల పరిధిలోని 68 గ్రామాలకు, సుమారు 13,037 కుటుంబాలకు, దాదాపు 24 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. తుమ్మల చెరువు ప్రధాన కాలువను బలోపేతం చేసి కాంక్రీట్ లైనింగ్‌తో పాటు సుమారు 22 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రులను కోరారు. గొందిగూడెం వెంకటాపురం వంటి గిరిజన గ్రామాలకు కూడా సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం నుంచి మణుగూరు ప్రాంతంలోని రెగులగండి చెరువుకు నీరు అందిస్తే సుమారు 4 వేల ఎకరాలకు సాగునీరు అందించి మూడు పంటలు పండించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. బూర్గంపాడు ప్రాంతంలోని దొమ్మలవాగు రిజర్వాయర్‌ను మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించారని చెప్పారు. మారేళ్లపాడు పథకాన్ని పూర్తి చేసేందుకు సహకరించిన అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.ఎత్తిపోతల పథకంతో సాగునీరు...జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మారేళ్లపాడు ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలో సుమారు 16 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పులుసుబొంత్ ప్రాజెక్టుకు అవసరమైన కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండతో పాటు మొత్తం ఎనిమిది మండలాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీల సర్వే సుమారు 60 శాతం పూర్తయిందని తెలిపారు.సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సుమారు 600 ఎకరాల భూసేకరణ పూర్తయి అవార్డు దశలో ఉందని కలెక్టర్ తెలిపారు. భూసేకరణకు ప్రభుత్వం సుమారు రూ.46 కోట్ల నిధులు విడుదల చేసి పంపిణీ చేసినట్లు చెప్పారు. యటాలకుంట, నాగుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను వచ్చే రెండు మూడు నెలల్లో పరిశీలించి వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సర్వేలు అనుమతులు డిస్ట్రిబ్యూటరీ పనులను సమన్వయంతో పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి సిధార్ధ్ విక్రమ్ సింగ్ , భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, నీటిపారుదల శాఖ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు ఇంజినీరింగ్ అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి ముందే పనులు పూర్తి చేయాలి

**- చేసే పనుల్లో నాణ్యత కనిపించాలి**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ పునరుద్ధరణ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేలా వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనులు నిర్వహించాలని భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బుధవారం భద్రాచలం చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదుపరి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి మంత్రి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్తర ద్వారం వద్ద ఉన్న దమ్మక్క విగ్రహం ప్రాంతం నుంచి పరిశీలన ప్రారంభించి వివిధ నిర్మాణ పనుల పురోగతి ప్రస్తుత దశ పూర్తికి అవసరమైన సమయం మానవ వనరులు నిర్మాణ సామగ్రి తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లిఫ్టులు స్లాబ్‌లు రాతి పనులు రహదారుల అభివృద్ధి నిర్మాణ సామగ్రి లభ్యత సిబ్బంది సమీకరణ అదనపు నిధులు సాంకేతిక సమన్వయం తదితర అంశాలపై పనుల వారీగా పురోగతిని పరిశీలించారు. ప్రతి విభాగానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించి వారంవారీ ప్రణాళిక ప్రకారం పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఆలయ పునరుద్ధరణ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.275 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే పనులు వేగం పుంజుకున్నాయని నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేసేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని తెలిపారు. శ్రీరామనవమికి ముందుగానే ప్రధాన పనులు పూర్తయ్యేలా రివర్స్ ప్లానింగ్ రూపొందించుకోవాలని గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయం మాడ వీధులు అంతర్గత ప్రాకారం బాహ్య ప్రాకారం తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను ముందుగానే పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.లిఫ్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి ప్రతి మూడు రోజులకు ఒక లిఫ్ట్ పనిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన మానవ వనరులను పెంచుకోవాలని సిబ్బంది కొరత వల్ల పనులు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నిర్మాణ సామగ్రి అందుబాటులో లేక పనులకు అంతరాయం కలగకుండా సెంటరింగ్ తదితర సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని అవసరమైన చోట బూమ్ పంపులు, ఇతర యంత్ర పరికరాలను వినియోగించి పనుల సామర్థ్యాన్ని పెంచాలని తెలిపారు. స్లాబ్ పనుల్లో ఒక దశ పూర్తయ్యే వరకు తదుపరి దశకు సంబంధించిన ఏర్పాట్లు ఆలస్యం కాకుండా సమాంతరంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. పనుల మధ్య ఖాళీ సమయం తగ్గించి నిరంతరాయంగా నిర్మాణ కార్యకలాపాలు కొనసాగేలా సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రతి పనికి వారంవారీ లక్ష్యాలను నిర్దేశించి ఆ లక్ష్యాల మేరకు పురోగతి లేకపోతే కారణాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. రాతి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన నిపుణులు సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించి రోజువారీ లక్ష్యాలతో పనులు నిర్వహించాలని తెలిపారు. చివరి దశలో రాతి పనులు పెండింగ్‌లో ఉండకుండా ముందుగానే పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గతంలో చేపట్టిన భారీ ఆలయ జాతర ప్రాంతాల నిర్మాణ పనుల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఆలయ నిర్మాణంలో నాణ్యతతో పాటు శాస్త్రోక్తతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఆలయ సంప్రదాయాలు నిర్మాణ విధానాలకు అనుగుణంగా పనులు సాగుతున్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు.ఆలయ పరిసర రహదారుల అభివృద్ధికి సంబంధించి సుమారు రూ.25 కోట్ల ప్రతిపాదనను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సమన్వయంతో అభివృద్ధి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పనుల పురోగతిపై ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు. నిర్ణీత గడువులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సమన్వయంతో పనిచేసి పనులను సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్‌లు, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రభంజనం



# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**– అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు**
**– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):పేద మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బుధవారం భద్రాచలం అంబ సత్రం మార్గంలోని కాలనీలో లబ్ధిదారు మామిడి మౌనిక నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పించి వారి జీవితాల్లో ఆనందం నింపాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.





అర్హత ఉన్న పేదలందరికీ మూడో విడతలో అవసరమైతే నాలుగో విడతలోనూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదంగా వినాయక నవరాత్రులు



ఎల్బీనగర్, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి, సెప్టెంబర్ 23:వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని జీఎస్ఐ, నాగోల్, మన్సూరాబాద్, లెక్చరర్స్ కాలనీ, చింతలకుంట డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల్లో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందించారు. అలాగే గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని జక్కిడి రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండపాల నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తిలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

**భక్తిశ్రద్ధలతో లంబోదరుడికి వీడ్కోలు..**
**ఉత్సాహంగా లడ్డూ వేలంపాట**

యాచారం, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 23:యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గత తొమ్మిది రోజులుగా భక్తుల పూజలు, భజనలు, విశేష అభిషేకాలతో కొలువుదీరిన లంబోదరుడు గంగమ్మ ఒడికి చేరేందుకు బుధవారం నిమజ్జనానికి తరలివెళ్లాడు.నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేష్ లడ్డూ వేలంపాటను ఉత్సవభరితంగా నిర్వహించారు. భక్తులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేలంపాటలో పెద్ద లడ్డూను రూ.1,13,116 బర్ల అండాలు ముత్యాలు యాదవ్ దక్కించుకోగా, చిన్న లడ్డూను51,116 బంగ్లా యశోద మల్లేష్ యాదవ్ కైవసం చేసుకున్నారు.అనంతరం గణేష్ విగ్రహాన్ని ప్రత్యేక పూజలు, భజనలు, నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.ఈకార్యక్రమం లో యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి వీడ్కోలు పలికారు.



# వివిధ గణేష్ మండపాలను సందర్శించిన సామ

ఐ.ఎస్.సదన్, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి, సెప్టెంబర్ 23:గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యాకుత్‌పురా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డితో కలిసి ఐ.ఎస్.సదన్ డివిజన్ పరిధిలోని డి.ఎస్.నగర్ కాలనీ, సింగరేణి కాలనీ, కృష్ణానగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వివిధ గణేష్ మండపాలను సందర్శించారు.ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మండపాల నిర్వాహకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అర్బన్ తులిప్స్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

**భక్తిశ్రద్ధల మధ్య లడ్డూ వేలం పాట.. రూ.50 వేలతో లడ్డూను దక్కించుకున్న రంగినేని కమలాకర్ రావు**

హస్తినాపురం, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 23: హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో ఉన్న అర్బన్ తులిప్స్ అపార్ట్‌మెంట్‌లో వినాయక నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సాహంగా చేపట్టారు.నిమజ్జనోత్సవంలో భాగంగా నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలం పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అపార్ట్‌మెంట్ వాసులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొనగా, రంగినేని కమలాకర్ రావు రూ.50,000లకు వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్నారు.అదేవిధంగా కలుషం వై. శివలింగం రూ.30,000లకు, వినాయకుడి పట్టు వస్త్రాలను ఏ. శ్రీనివాస్ రూ.31,000లకు, లక్ష్మీమాలను సి.హెచ్. శ్రీనివాస్ రూ.37,516లకు వేలంలో దక్కించుకున్నారు. వేలం పాట సందర్భంగా అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో సందడి నెలకొంది.భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలో చిన్నారులు, మహిళలు, అపార్ట్‌మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. గణనాథుడికి వీడ్కోలు పలుకుతూ భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే ఏడాది వినాయక చవితి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించాలని అపార్ట్‌మెంట్ వాసులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు దినేష్, శ్రీకాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, యశ్వంత్, వరుణ్, శ్రీనివాస్ రెడ్డి, జయంత్ రావు, వై. శశికిరణ్, హరీశ్, సాయి వరప్రసాద్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



# గణనాధునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు**

ఇబ్రహీంపట్నం,జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి,సెప్టెంబర్ 23:వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు శంబాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి ఇబ్రహీంపట్నం ఏసీపీ కెవిపి రాజు, సిఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి లు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ..గణనాధుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి. వర్షాలు బాగా కురిసిపంటలు బాగా పండాలని ఆయన కోరారు. అదేవిధంగా డ్రగ్స్ మత్తుకు దూరంగా ఉండాలని మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. యూత్ యువత అందరూ కూడా సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ గేమ్ కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మంచి భవిష్యత్తు ఎంచుకోవాలని కోరారు. ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించాలి. త్రిబుల్ రైడింగ్ చేయరాదు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా ప్రయాణం చేసి మీ ప్రాణాలను రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



యూత్ సభ్యులు బజారు బిక్షపతి మహేందర్, సాయి, శ్రీనివాస్,శ్రీకాంత్, ఏ.మహేష్,గ్రామస్తులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501,** PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**